విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు దిక్సూచి... మన విద్యా సంస్థలు

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీహరి


ధర్మసాగర్: మండలంలోని రాపాకపల్లిలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్, స్థానికుల కోరిక మేరకు తన సీడీఎఫ్ నుంచి అంతర్గత సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ వినోద, ఉప సర్పంచ్ రాజయ్య, ప్రజలు పాల్గొన్నారు.







ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం


రామలింగేశ్వర స్వామి


ధ్వజస్తంభం ఎదుట కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు

ఎల్కతుర్తి: మండలంలోని పెంచికలపేటలో మూడు రోజులపాటు నిర్వహించిన భక్తాంజనేయ సమేత, రామలింగేశ్వర స్వామి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారంతో ముగిసింది. వేద పండితులు చివరి రోజున వేదస్వస్తి మంటప పూజ, నిత్యహోమాలు, గర్త సంస్కారం. బీజన్యాసం, ధాతు న్యాసం, యంత్ర ప్రతిష్ఠాపన, మూర్తి ప్రతిష్ఠ, కళాన్యాసం, దృష్టికుంభం, జయాదిహోమం, శాంతిపౌష్టిక హోమాదులు, బలిప్రధానం, పూర్ణాహుతి, కుంభాభిషేకం, మహదాశీర్వచనం నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సామెల జమునసురేష్, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దైవభక్తిని పెంపొందించుకోవాలి

శాయంపేట : ప్రజలు దైవ భక్తిని పెంపొందించుకోవాలని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని నర్సింహులపల్లిలో నిర్వహిస్తున్న గణేష , శివ పంచాయతన అభయాంజనేయస్వామి, వల్లి దేవసేన సహిత సుబ్రమణ్య, నవగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజసంభ స్థాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ వేడుకలకు గండ్ర జ్యోతి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠాపన కార్యక్రమాన్నికి రూ. 50వేల విరాళం గండ్ర జ్యోతి అందించారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కీర్తిరెడ్డి వేర్వేరుగా హాజరై మొక్కులు చెల్లించారు.

అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన


రాజయ్యకు స్వాగతం పలుకుతున్న నాయకులు

జనగాం: అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని గర్మిళ్లపెల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు.

చేనేత సంఘాలపై ప్రభుత్వం శీతకన్ను

శాయంపేట : చేనేత సంఘాలపై ప్రభుత్వం శీతకన్ను ప్రదర్శిస్తుందని కార్మిక సంఘం నాయకులు వంగరి సాంబయ్య, దాసరి సమ్మయ్య, బాసాని లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు.

మట్టి మాయంపై 'చల్లా'ను నిలదీయాలి

పరకాల: చెరువుల మట్టిని మాయం చేయడం తప్పా గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృషిచేయలేదని టీడీపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నోజు శ్రీనివాసాచారి విమర్శించారు. గడప గడపకు గన్నోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం నాగారంలో పర్యటించారు.

స్కావెంజర్లను విధుల్లోకి తీసుకోవాలి

పరకాల: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన స్కావెంజర్లను విధుల్లోకి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశాడు. బుధవారం పరకాలలోని పాఠశాలలను సందర్శించారు.

యూపీఎల్ విజేత పరకాల జట్టు

కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌లో సీఆర్పీ ఎఫ్ జవాన్ ర్యాకం శశిధర్ స్మారకార్థం నిర్వహించిన వరంగల్, కరీంనగర్ అంతర్ జిల్లాల స్థాయి ఉప్పల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో 32 జట్లు పాల్గొన్నాయి. పరకాల పవర్ స్టార్స్ జట్టు విజేతగా.. ఉప్పల్ ఆర్ఎస్-11 జట్టు రన్నరప్‌గా నిలిచింది.

28వ సారి రక్తదానం

ఆత్మకూరు: తిరుమలగిరికి చెందిన దూడం భాస్కర్ బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో 28వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురి మన్ననలు పొందారు.

బస్తీ దవాఖాన ప్రారంభం


దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పరకాల: వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని దళిత కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. బస్తీ దవాఖానలతో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువగా అందించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమిషనర్ శేషాంజన్‌స్వామి, రామకృష్ణ, వైద్యాధికారులు, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

తడిచెత్తతో సేంద్రియ ఎరువు తయారీ

ఎల్కతుర్తి/ఆత్మకూరు: గ్రామంలో సేకరించిన తడి-పొడి చెత్తద్వారా సేంద్రియ ఎరువు తయారు చేసినట్లు వీరనారాయణపూర్ సర్పంచ్ చదిరం వసంత తెలిపారు. బుధవారం గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో సేంద్రియ ఎరువు బ్యాగులను ఆవిష్కరించిన అనంతరం సర్పంచ్ మాట్లాడారు. ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి మేడ యాదగిరి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువును తయారు చేశారు. బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చేతన్‌కుమార్‌లకు అందజేశారు.

సామూహిక అక్షరాభ్యాసం

జనగాం: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బడిబాట సందర్భంగా పాఠశాలలో 28 మంది విద్యార్థులు నూతనంగా చేరారన్నారు. ఉడుతగూడెం పాఠశాలలో సైతం అక్షరాభ్యాసం చేయించినట్లు హెచ్‌ఎం చుంచుకాల లింగారావు తెలిపారు.

రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

ఎల్కతుర్తి: మండల కేంద్రంలోని ది.విశాల సహకార సంఘంలో రైతులకు అందుబాటులో వరి విత్తనాలను ఉంచినట్లు ది.విశాల సహకార సంఘం సీఈఓ తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీటీ (25కేజీ సన్నాలు) ధర రూ.885, ఎంటీయూ 1010 (25కేజీ) దొడ్డురకం ధర రూ.885, పెసర్లు 4కేజీ ధర రూ.435, జీలుగ విత్తనాలు 30కేజీ రూ.850 ఉన్నట్లు పేర్కొన్నారు.

గడ్డివాము దగ్ధం

జనగాం: మండలంలోని గర్మిళ్లపెల్లిలో బుధవారం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజారపు పోశాలు పశువుల మేత కోసం సుమారు 250 కట్టల వరిగడ్డిని సేకరించి వాముగా నిల్వ చేశాడు. బుధవారం ప్రమాదవశాత్తు గడ్డి పూర్తిగా కాలిపోయింది.

తాటివనంలో అగ్నిప్రమాదం

నడికూడ: మండలంలోని రాయపర్తి తాటివనంలో 15 రోజుల వ్యవధిలో రెండో సారి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. చోటు చేసుకుంది.. స్థానికుల వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం ఊర చెరువు వద్ద గల తాటివనంలో మంటలు చెలరేగాయి. పరకాల అగ్రిమాపక సిబ్బంది స్థానికుల సాయంతో మంటలను అదుపుచేశారు. 35 తాటిచెట్లు దగ్ధమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

ఎల్కతుర్తి: సూరారానికి చెందిన గోపు కొమురయ్య(75) అనారోగ్యంతో మంగళవారం పురుగుల మందు తాగాడు. కుమారుడు శ్రీనివాస్‌కు ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

జనగాం: నందనం ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 8 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. బుధవారం తనిఖీ చేస్తుండగా డ్రైవర్లు వాహనాలను వదిలేసి పారిపోయారని పేర్కొన్నారు.





శ్రీనివాస గురుకుల్‌లో 100 శాతం ఉత్తీర్ణత

కాజీపేట అర్బన్: హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్ ఎదురుగా ఉన్న శ్రీనివాస గురుకుల్ స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. ఐఐటీ, ఒలింపియాడ్, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో కార్పొరేట్ స్కూళ్లకు సమానంగా ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

అభిజ్ఞ అకాడమీకి 'నీట్' ర్యాంకులు


విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్

హన్మకొండ అర్బన్: హనుమకొండ హంటర్‌రోడ్డులోని అభిజ్ఞ అకాడమీలో నీట్ శిక్షణ పొందిన వారిలో ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకు సాధించారని, మొత్తం 10మంది నీట్‌లో అర్హత సాధించారని అకాడమీ డైరెక్టర్ కోలా ప్రతాప్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు సీహెచ్.పవిత్ర (513), కళ్యాణి (431), శివాంజలి (425)ని సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు రాంచందర్, శ్రీనివాస్ ఉన్నారు.





ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్

కాజీపేట అర్బన్: ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్ నగరం రాణిస్తోంది. నగరంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. ఈక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు.

పోటీ పరీక్షలకు నిలయంగా నాగేశ్వరరావు ట్యూషన్స్

పోటీ పరీక్షలకు నిలయంగా నాగేశ్వరరావు ట్యూషన్స్ 35 ఏళ్లుగా నిలుస్తోంది. కాజీపేటలో 1988లో నాగేశ్వరరావు ట్యూషన్స్‌ను పి.రాజేంద్రకుమార్ సారథ్యంలో ప్రారంభించారు. 2021లో సెప్టెంబర్‌లో వరంగల్‌లోని భారతి డిగ్రీ కళాశాలలో, 2022 ఏప్రిల్‌లో భీమారంలోని అరుణోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రారంభించారు. 2020వ సంవత్సరంలో కోవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించారు.

ఫలితాల్లో చైతన్య స్కూల్ సత్తా

పరకాల పట్టణంలోని చైతన్య మోడల్ స్కూల్‌కు చెందిన తస్లీమా.. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 10జీపీఏ సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ నేతిని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పరకాల పట్టణంలో ఆహ్లాదకర వాతావరణంలో హాస్టల్ వసతి, సువిశాల తరగతి గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. బాలబాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి ఉందని పేర్కొన్నారు.

మాంటిస్సోరి విద్యార్థుల విజయకేతనం

పది ఫలితాల్లో పాపయ్యపేట చమన్‌లోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ లలితా నర్సింహరెడ్డి తెలిపారు. వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫౌండేషన్ విద్యకు ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్

ఫౌండేషన్ విద్యకు కేరాఫ్‌గా హనుమకొండ వందఫీట్ల రోడ్డు, శ్యామల గ్రౌండ్ ఎదురుగా ఉన్న ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్ నిలుస్తోందని పాఠశాల చైర్మన్ మాడుగుల రాజిరెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాడుగుల హరితరెడ్డి తెలిపారు. కేంబ్రిడ్జి - సీబీఎస్ఈ కరికులం, ఏసీ క్యాంపస్ ప్రత్యేకతలో ఎలైట్ ప్రత్యేకంగా రాణిస్తోందని వారు తెలిపారు.

కోడింగ్ అండ్ ఏఐకు 'సన్‌షైన్'

పాఠశాల స్థాయిలో కోడింగ్ అండ్ ఏఐని 2వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు వారానికి రెండు తరగతుల చొప్పున అందజేస్తున్నట్లు సన్‌షైన్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ పి.నరేష్ గుప్త తెలిపారు. మరిన్ని వివరాలకు స్కూల్‌లో లేదా 94412 93699 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.



